పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

• ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తిలో కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే సామేలు

తుంగతుర్తి, సెప్టెంబర్ 23 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం 40మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మందుల సామేలు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు కల్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం లాంటిదన్నారు. తాసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోవర్ధన్, చింతకుంట్ల వెంకన్న, ఉప్పుల రాంబాబు, కొండ రాజు పాల్గొన్నారు.

అర్వపల్లి : తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం 36మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మందుల సామేలు అందజేశారు. తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ పవన్‌కుమార్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలు, దడవాయిలు, స్వీపర్లకు సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ దుస్తులు అందజేశారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపులో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, మార్కెట్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

• నల్లబ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల నిరసన

సూర్యాపేటలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 23 : కార్మికుల అనుకూలంగా లేని లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని కోరుతూ సోమవారం సూర్యాపేట డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ నాయకుడు బత్తుల సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను హరించే విధంగా కుట్ర చేస్తున్నదన్నారు. గతంలో కార్మికులు పోరాటాలతో హక్కులు సాధించుకున్నామని, వాటిని తొలగించాలని చూస్తున్నదని తెలిపారు. ఈ కోడ్‌ల అమలు వల్ల కార్మికులు యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై బతికే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. డి.రవి కుమార్, వి.లక్ష్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, రమేశ్, వెంకన్న, శ్రీను, లింగయ్య, యాకమ్మ, సావిత్రి, సైదమ్మ, ఉమా, రాణి, ఎల్లయ్య, సుజాత, సత్యవతి, కౌసల్య, రేణుక పాల్గొన్నారు.

'చెరువు ఆక్రమణలు తొలగించి హద్దులు నిర్ణయించాలి'

కలెక్టరేట్‌లో అధికారికి వినతిపత్రం అందిస్తున్న నారాయణపురం గ్రామస్తులు

చిలుకూరు, సెప్టెంబర్ 23 :మండలంలోని నారాయణపురం ఊరచెరువు ఆక్రమణలను తొలగించి సర్వే చేసి హద్దులు నిర్ణయించి చెరువు భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు కలెక్టర్‌కు గ్రీవెన్స్‌డేలో వినతి పత్రం అందజేశారు. చెరువు ఆక్రమణను తొలగించడంతోపాటు ఇటీవల కురిసిన వర్షాలకు, తెగిన చెరువు కట్ట, గండ్లను పూడ్చి మరమ్మతులు చేయాలని కోరారు. చెరువు కట్ట తెగి వరి పొలాలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీఓ సంతోశ్ కుమార్‌కు వినతి పత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

చివ్వెంల,సెప్టెంబర్ 23 : గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంఘం మండలాధ్యక్షుడు జి.సంతోష్ కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ సంతోష్ కుమార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గ్రామాలకు ఎఫ్ఎసీసీ నిధులు విడుదల కాకపోవడంతో పంచాయతీల నిర్వహణ తమపై పడిందని, పని భారంతోపాటు ఆర్థికభారంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీల నిర్వహణకు తమకు వచ్చే వేతనాల్లో నుంచి ఖర్చు పెట్టినప్పటికీ సరిపోక అప్పులు చేయాల్సి వస్తున్నదని తెలిపారు. పంచాయతీల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రాంట్ రిలీజ్ చేసి తమ ఆర్థిక ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రషీద్, అరవింద్, మధు, కవిత, స్రవంతి, గ్రీష్మ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 23 : ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకార్థం సోమవారం పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం సమీపంలో 21, 22, 23, 38, 39వార్డుల ప్రజలకు లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇందులో కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందించడంతోపాటు ఆపరేషన్‌లు కూడా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొలగాని బాలుగౌడ్, గండూరి రమేశ్, గాజల రాంబాయమ్మ, వల్దాస్ లక్ష్మి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ కోశాధికారి చిలుముల శ్రీనివాస్‌రెడ్డి, క్యాంపు కోఆర్డినేటర్ పవన్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

26న ఎక్సైజ్ వాహనాలకు వేలం

తుంగతుర్తి, సెప్టెంబర్ 23 : మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 26న సర్కిల్ పరిధిలోని సారాయి కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత సోమవారం తెలిపారు. ఈ మేరకు 19 ద్విచక్ర వాహనాలకు ఉదయం 10గంటలకు వేలం ఉంటుందని, ఆసక్తి గల వారు సగం ధరావతు చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి

దేవతల అబ్రహం సల్మన్‌రాజ్, S/o.దేవతల గురువయ్య అబ్రహం, R/o. నల్లగొండ, నాకు సంబంధించి నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ యందు గల కంచర్ల టవర్స్ అపార్ట్‌మెంట్‌లో నా ఫ్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ సేల్ డీడ్ రిజిస్ట్రర్ డాక్యుమెంట్స్ నెం.16289/2023 గలవి నేను నల్లగొండలోని శివాజీనగర్ నుండి రామగిరికి బైక్‌పై ప్రయాణిస్తుండగా పోయినవి దొరికినవారు సంప్రదించగలరు. 9505908087.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

రెడ్డిబోయిన యల్లమ్మ, W/o. లింగయ్య, నాకు సంబందించిన వ్యవసాయ భూమి ఒరిజినల్ లింకుడాక్యుమెంట్ నెం.2014/2007 గలది ఇంటి నుండి బ్యాంకుకు బైక్‌పై వెళుతుండగా పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు
సెల్: 9133508685

NLG-

ఇల్లు అమ్మబడును

సూర్యాపేట 60Ft రోడ్డులో BN విగ్రహం దగ్గర, 1100 గజాల తూర్పు, ఉత్తర, దక్షిణం రోడ్డు గల ఇల్లు అమ్మబడును, వివరాలకు సంప్ర।। సెల్:9490637036.

పోయినవి

నేను అనగా హీరేకాల్ శివకుమార్, S/o.హీరేకాల్ రాజ్‌కుమార్, R/o. భువనగిరి టౌన్, నాకు సంబంధించిన Pass Port No.N9831359 గలది హైదరాబాద్ నుండి గుట్ట బస్సులో 17-09-2024న బస్సులో వెళ్తుండగా పోయినవి. ఎవరైన సమాచారం తెలిస్తే కింద నెంబరుకు కాల్ చేయగలరు. 9030974900.

NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 6% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777190 | రామన్నపేట : 9182777638

ప్రజావాణికి భారీగా దరఖాస్తులు

• ప్రజలతో కిటకిటలాడిన కలెక్టరేట్

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్ 23 : సమస్యల పరిష్కరించాలని జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్దఎత్తున కలెక్టరేట్‌కు వచ్చారు. సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలతో సమావేశ మందిరం కిటకిటలాడింది. గత రెండు సోమవారాలు ప్రజావాణి లేకపోవడంతో ప్రజలు ఒక్కసారిగా తమ సమస్యలను కలెక్టర్‌కు తెలుపుకునేందుకు కలెక్టరేట్‌కు వచ్చారు. దీంతో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజావాణిలో కలెక్టర్ దరఖాస్తులు తీసుకున్నారు. ఈ ఒక్కరోజే 149 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యల పరిష్కారం కోసం 45, వివిధ మండలాల తాసీల్దార్లకు 16, ఆర్డీఓలకు 7, మున్సిపల్ కమిషనర్లకు 7, వ్యవసాయ అధికారులకు 11, జిల్లా పంచాయతీ అధికారికి 12, పీడీ మెప్మాకు 8, ఇతర శాఖలకు 43 దరఖాస్తులు వచ్చాయి. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క దరఖాస్తుకు పది నుంచి 15 మంది వరకు రావడంతో కలెక్టరేట్ ప్రజలతో కిటకిటలాడింది.

మర్రిబాయి తండా రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు

అర్వపల్లి, సెప్టెంబర్ 23 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని మర్రిబాయి తండా రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. తండావాసులు ఇబ్బందులు పడుతుండడంతో ఈ నెల 7న 'మా తండాకు రోడ్డు వేయండి సారూ' అనే కథనం నమస్తే తెలంగాణలో ప్రచురితమైంది. స్పందించిన ఎమ్మెల్యే సామేల్ ఎఫ్‌డీఆర్ నిధుల నుంచి రూ.4.80 లక్షలు మంజూరు చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి తెలిపారు.

ట్రాన్స్‌జెండర్స్‌కు ఐడీ కార్డులు

సూర్యాపేట, సెప్టెంబర్ 23 : జిల్లాలో ముగ్గురు ట్రాన్స్‌జెండర్స్‌కు ఐడీ కార్డులు, ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్స్‌ను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అందించారు. ట్రాన్స్ జెండర్స్ త్రినేత్రి, షేక్ చాందినీ, సుజాత సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ చేతుల మీదుగా వాటిని ట్రాన్స్‌జెండర్స్ అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, సంజీవ, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఊర్లో నివాసం ఉండని వారి ఓట్లు తొలగించాలని వినతి

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 23 : మేళ్లచెర్వు మండలం రామాపురం భీమా సిమెంట్స్‌లో గతంలో పనిచేసి ప్రస్తుతం గ్రామంలో నివసించని 150 మంది ఓట్లను ఓటరు లిస్టు నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం సూర్యాపేటలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు గ్రామానికి చెందిన రంగిశెట్టి గణేశ్ తెలిపారు. పదేండ్ల క్రితం భీమా సిమెంట్స్ మూసివేయడంతో ఆ ఉద్యోగులు వేరే ప్రాంతాలకు వెళ్లినా వారి ఓట్లను మాత్రం ఇంతవరకు తొలగించలేదని పేర్కొన్నారు. వారు స్థానిక ఎన్నికల సమయంలో వచ్చి ఓటు హక్కును వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ హుజూర్‌నగర్ ఆర్డీఓను విచారణకు ఆదేశించినట్లు చెప్పారు.

సీఈఓ పై చర్యలు తీసుకోవాలని..

చిలుకూరు, సెప్టెంబర్ 23 : చిలుకూరు ప్రాథమిక సహకార సంఘం సీఈఓ తమ పరిధిలోని 41మంది రైతుల రుణమాఫీ పైళ్లను ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల తమకు రుణమాఫీ వర్తించలేదని సోమవారం చిలుకూరు గ్రామానికి చెందిన బాధిత రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అతనిపై చర్యలు తీసుకోవడంతోపాటు తమకు రుణమాఫీ వచ్చేలా చూడాలని కోరారు.

మహా రుద్రాభిషేకానికి అనుమతులు ఇవ్వాలి

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 23 : హుజూర్‌నగర్‌లో అక్టోబర్ 27న నిర్వహించే మహా రుద్రభిషేకానికి అనుమతులు ఇవ్వాలని సోమవారం నిర్వాహకులు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

బడ్డీ కొట్లు తొలగించొద్దని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే పద్మావతికి వినతిపత్రం అందజేస్తున్న చిరువ్యాపారులు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 23 : బడ్డీ కొట్లను తొలగించి తమను రోడ్డు మీద పడేయొద్దని కోదాడ పట్టణంలో కోర్టు ఎదురుగా ఉన్న పలువురు చిరు వ్యాపారులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. 20 సంవత్సరాలుగా బడ్డీ కొట్లు పెట్టుకొని ఉపాధి పొందుతున్నామని, ఇటీవల కోర్టు వారు కొట్లను తొలగించాలని నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై 30 కుటుంబాలు బతుకుతున్నాయని, మానవతా దృక్పథంతో తొలగించకుండా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు తొలగించబోమని, అతి త్వరలో పురపాలక సంఘం తరపున దుకాణాలు నిర్మించి, ఉపాధి చూపిస్తామని చిరు వ్యాపారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిరువ్యాపారుల సంఘం గౌరవ సలహాదారులు బషీర్‌బాయ్, అధ్యక్షులు రసూల్, బాజాన్, బాగ్దాద్, అబ్బు, మదర్సా, వెంకన్న, పాషా, విజయ్, నాగేశ్వర్‌రావు, రాము, జ్యోతి, సుజాత, ఫాతిమా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ల కొరతను నివారించాలి

• బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, సెప్టెంబర్ 23 : నియోజవర్గ కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిలో డాక్టర్ల కొరతను నివారించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన వంద పడకల ఆస్పత్రిలో డాక్టర్లు లేకపోవడం వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్లను జిల్లా వైద్య శాఖ అధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం వల్ల సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఆస్పత్రిలో మందుల కొరత ఉందని, నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్‌ను వినియోగం తేవాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

• మున్సిపల్ కమిషనర్ యాకూబ్‌పాషా

హుజూర్‌నగర్‌లో రోడ్డును శుభ్రం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా

హుజూర్‌నగర్, సెప్టెంబర్23 : స్వచ్ఛత పైన విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలికల పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పట్టణంలో విద్యార్థులతో 2కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అబ్దుల్ లతీఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 23 : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 9వ వార్డులో సోమవారం ఏర్పాటు చేసిన సీపీఎం శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు అవుతున్నా నేటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ. 12వేలు ఇవ్వలేదని, రాష్ట్రంలో 40లక్షల కుటుంబాలు రేషన్‌కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మిస్తామని, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేసిందన్నారు. జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపడం సరి కాదని తెలిపారు. పిట్టల రాణి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, పట్టణ కార్యదర్శి వి.సాయికుమార్, శశిరేఖ, భాగ్యమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన మున్సిపల్ సిబ్బందికి సన్మానం

మున్సిపల్ సిబ్బందిని సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 23 : స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఉత్తమ సేవలకు ఇటీవల అవార్డులు పొందిన పారిశుధ్య కార్మికుడు ఎస్‌కే జాని, కంప్యూటర్ సేవలందించిన కాసాని శ్రీకాంత్‌ను సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత, మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి, కందిబండ శ్రీనివాస్‌రావు, చిత్రం విశ్వనాథ్, గంటా రంగారెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వర్‌రావు, నాయకులు రాపోలు నవీన్, కర్రి సతీశ్‌రెడ్డి, తక్కెళ్ల నాగార్జున, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి'

గరిడేపల్లి, సెప్టెంబర్ 23 : గరిడేపల్లి మండల వ్యాప్తంగా విషజ్వరాలు, నొప్పులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి మెరుగైన వైద్య సేవలందించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గానుగబండ గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పలు గ్రామాల్లో టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులను నిర్వహించి వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట కడియాల అప్పయ్య, పంగ వీరాస్వామి, లింగయ్య, శ్రీను తదితరులున్నారు.

ఎరువులు, విత్తన దుకాణాల మండల నూతన కార్యవర్గం

తుంగతుర్తి, సెప్టెంబర్ 23 : ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాదారుల సంఘం మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నియోజవర్గ అధ్యక్షుడు పూసపెల్లి యాదగిరి సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మేనేని మాధవరావు, అధ్యక్షుడిగా నిమ్మల వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శిగా బొల్లం సైదులు యాదవ్, కోశాధికారిగా ఆకుతోట సోమన్న ఉన్నారు. కార్యక్రమంలో డీలర్లు బండారు సోమన్న, సామ వెంకటేశ్వర్లు, బోయిని కొమురయ్య, మడిపెద్ది గణేశ్, లింగయ్య, వెంకటేశ్, సత్యనారాయణ, బద్రి తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలి'

నూతనకల్, సెప్టెంబర్ 23 : ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీఏలోకి చేర్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు బోయిన మహేశ్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముదిరాజ్‌ల సంక్షేమానికి ఏటా రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని, 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని అన్నారు. 50 ఏండ్లు నిండిన మత్స్య కారులకు ఆసరా ఫించన్‌లు ఇవ్వాలని తెలిపారు. చేపలు పట్టడానికి వెళ్లిన కార్మికులు మృతి చెందితే ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వీరస్వామి, వీరకృష్ణ, వెంకన్న, శ్రీనువాస్, యుగేంధర్, రాములు, చంద్రయ్య, రవికుమార్ ఉన్నారు.

ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాలి

నూతనకల్, సెప్టెంబర్ 23 : మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ అధికారులను కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసి రెండు నెలలు గడుస్తున్నా కూలీ డబ్బులు రాకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు సైదులు, మహేశ్, ఉప్పులయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

తిరుమలగిరిలో అండర్ పాస్ నిర్మించొద్దని రాస్తారోకో

తెలంగాణ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న అండర్ పాస్ నిర్మాణ వ్యతిరేక కమిటీ సభ్యులు

తిరుమలగిరి, సెప్టెంబర్ 23 : జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో అండర్ పాస్ నిర్మించొద్దని అండర్ పాస్ నిర్మాణ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చౌరస్తాలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్నదని, చౌరస్తాలో అండర్ పాస్ ఏర్పాటు చేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. చిరువ్యాపారులు వీధిన పడుతారని తెలిపారు. దీనికి తోడు తిరుమలగిరి పాత గ్రామం నుంచి చౌరస్తాకు అండర్ పాస్ అడ్డుగోడగా మారుతుందని చెప్పారు. అధికారులు అండర్ పాస్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సతీశ్‌కుమార్, కందుకూరి సోమన్న, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, దీనదయాళ్, జనార్దన్, బత్తుల శ్రీను, కందుకూరి శ్రీను, యాదగిరి, రవీందర్, రామచంద్రన్, భాస్కర్, గజ్జెల శేఖర్, చిలకల లింగయ్య, కడెం మల్లయ్య పాల్గొన్నారు.

శంభులింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

ప్రత్యేకాలంకరణలో స్వయంభువుడు

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 23 : స్థానిక స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున స్వయంభువుడికి పంచామృతాభిషేకాలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామివారిని అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ పూలతో విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా కోదాడ మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన దాత చల్లా శివకుమార్ ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, ఈఓ కొండా రెడ్డి పాల్గొన్నారు.

హైడ్రా కూల్చివేతల్లో సీఎం సోదరుడికో న్యాయం.. పేదలకో న్యాయమా : బీఆర్ఎస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్

పాలకవీడు, సెప్టెంబర్23 : హైడ్రా కూల